TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 112 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.16.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD







# నేతన్నల రుణమాఫీ వ్యథలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సాంచాల చప్పుళ్లతో కళకళలాడే నేతన్నలు..ఇప్పుడు అప్పుల బాధలతో వేదన పడుతున్నారు. రంగు రంగుల చీరలు నేసే ఆ మగ్గాలు.. బ్యాంకు, ప్రయివేటు అప్పులు తీర్చలేక ఇబ్బందులకు గురవుతున్నాయి. రాట్నాలు ఒడికే ఆ చేతులు.. సర్కార్ హామీలో భాగమైన రుణ మాఫీ కోసం ఆశగా ఎదురు చూస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా చేనేత రంగంపై ఆధారపడి బతుకు వెళ్లదీస్తున్న నేతన్నల దుస్థితి ఇది. ప్రభుత్వం

తిరస్కరణలే అధికం

రాష్ట్రంలో చేనేత కార్మికుల సంఖ్య 2013 అంచనాల ప్రకారం 2 లక్షల 12వేలు. మొత్తం రుణ గ్రహీతల సంఖ్య 32,476. రుణమాఫీకి ప్రభుత్వం కేటాయించిన మొత్తం రూ.33కోట్లు. అంటే లబ్దిదారులకు సగటు మాఫీ రూ. 10,200మాత్రమే. మొత్తంగా లబ్దిదారుల్లో 28శాతం మందికి మాత్రమే రుణమాఫీ వర్తిస్తుంది. కాగా, దీనిలో తిరస్కరించిన దరఖాస్తులు సగానికి పైగా ఉండటం గమనార్హం. సిరిసిల్లా జిల్లాలో మొత్తం 6,245 దరఖాస్తులు అందాయి. వాటిలో ఆమోదం పొందినవి కేవలం 2,312 మాత్రమే. తిరస్కరణకు గురైనవి 3,933 ఉన్నాయి. గద్వాల జిల్లాలో మొత్తం దరఖాస్తులు 3,110కాగా, ఆమోదం పొందినవి 1,225 మాత్రమే. తిరస్కరించిన దరఖాస్తులు 1, 885. వరంగల్ జిల్లాలో మొత్తం దరఖాస్తులు 5,320 కాగా, 2,998 ఆమోదం పొందాయి. 2,322 దరఖాస్తుల్ని తిరస్కరించారు. నల్లగొండ జిల్లాలో మొత్తం దరఖాస్తులు 4,789 కాగా, లబ్దిదారుల సంఖ్య 2,308మంది మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో తిరస్కరణకు గురైన దరఖాస్తులను మరోసారి పరిశీలించి, నేతన్నలు రుణ విముక్తి చేయాలని కోరుతున్నారు.

జీవో జారీ అయినా అమల్లో జాప్యం

గతేడాది సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లో జాతీయ చేనేత సాంకేతిక సంస్థ (ఎన్ఐహెచ్‌టీ) ప్రారంభోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు రూ.లక్ష లోపు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వం రుణమాఫీకి సంబంధించిన జీవో 56ను జారీ చేసింది. 2025-26 బడ్జెట్ నుంచి 33 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే 14 నెలలు గడిచినా చేనేత రుణమాఫీ అమలుకు నోచుకోలేదు.

నిర్లక్ష్యం వద్దు

రాష్ట్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమను నిర్లక్ష్యం చేయడం తగదు. కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి. నేతన్నలకు రుణమాఫీ ప్రకటించి ఏడాది దాటినా, ఇప్పటికీ అమలు చేయలేదు. రకరకాల కొర్రీలు పెట్టి దరఖాస్తుల సంఖ్యను కుదిస్తున్నారు. బ్యాంకుల కిస్తీలు కట్టలేక నేతన్నలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. రుణమాఫీ అవుతుందనే ఆశతో ఉన్నారు. బ్యాంకులతో పాటు ప్రయివేటు మిత్తీలు తలకుమించిన భారంగా మారాయి. ప్రభుత్వం తక్షణం ఎలాంటి షరతులు లేకుండా నేతన్నలకు రుణమాఫీని వర్తింపచేయాలి.

# తెలంగాణ నేతలను అభినందించిన రాహుల్ గాంధీ



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేసిన తెలంగాణ నేతలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు. ఈ సందర్భంగా.. ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు రాహుల్ శుభాకాంక్షలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కష్టపడిన నాయకులను అభినందించారు. జూబ్లీహిల్స్ ఎన్నిక విజయం గురించి రాష్ట్ర నేతలు రాహుల్‌కు వివరించారు.

# కేసీఆర్ కండ్లకు గంతలు కట్టిన హరీశ్‌రావు




మెదక్ :అమృత్ తెలంగాణ: కేసీఆర్ కండ్లకు గంతలు కట్టి హరీశ్‌రావు పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మెదక్ జిల్లా కేంద్రంలో శనివారం జాగృతి జనంబాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో పెద్ద పెద్ద నాయకులు ఉండటంతో బీభత్సమైన అభివృద్ధి జరిగి నెక్స్ న్యూయార్క్‌గా మారి ఉంటుందని అనుకున్నానన్నారు. ఇక్కడకు వచ్చిన తర్వాతే పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని అర్థమైందన్నారు. మెదక్ జిల్లాకు హరీశ్‌రావు ఉండగా ప్రజలకు ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడిందని ప్రశ్నించారు. మహానాయకులు ఉన్నచోట అభివృద్ధి ఇలా ఉంటుందా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఊహించిన స్థాయిలో పని చేయలేదని, నిజంగా ప్రజల కోసం కష్టపడి ఉంటే ఫలితాలు పూర్తిగా వేరేలా వచ్చేవని అభిప్రాయం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలోనే బీఆర్ఎస్ చురుకుగా కనిపించడం తప్పా గ్రౌండ్‌లో ఎలాంటి పని లేదన్నారు. హరీశ్‌రావు, కేటీఆర్.. కృష్ణార్జునుల్లా సోషల్ మీడియాలో మునిగిపోయారని ఆరోపించారు. రామన్నా సోషల్‌మీడియాను వీడి ప్రజల సమస్యలపై పోరాడాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఫలితం చూశాకనైనా బీఆర్ఎస్ సరైన ప్రతిపక్షపాత్ర పోషించడం లేదని గ్రహించాలని హితవు పలికారు. కేసీఆర్ కండ్లకు గంతలు కట్టి హరీశ్‌రావు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. హరీశ్‌రావు అవినీతి బయటపెట్టినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హరీశ్‌రావుకు, సీఎంకు మధ్య ఏం ఒప్పందం ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు.

హరీశ్‌రావు 400 ఎకరాల కోసమే ట్రిబుల్‌ఆర్ అలైన్‌మెంట్ మార్పు..

రెడ్డిపల్లిలో 400 ఎకరాల హరీశ్‌రావు భూముల కోసం ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చారని కవిత ఆరోపించారు. రెడ్డిపల్లి, చిప్పలతుర్తి, తునికి గ్రామాల మధ్య హరీశ్‌రావుకు 400 ఎకరాల భూమి, అందులో ఫాంహౌస్ ఉందన్నారు. అదే విధంగా చిన్నచింతకుం టలో గంగుల కమలాకర్‌కు 15ఎకరాలు, నవీన్‌రావుకు 18 ఎకరాల భూమి ఉందని తెలిపారు. వారి భూములు అక్కడ ఉండటంతోనే అలైన్‌మెంట్ మార్చారని, నీటిలో పాముగా రింగులు రింగులుగా మార్చారని ఆరోపించారు. అదే విధంగా నర్సాపూర్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి సంబంధించిన భవనంలో నిర్వహిస్తున్న హాస్టల్‌కు అద్దె కింద నెలకు రూ.లక్షా ఆరువేలు తీసుకుంటున్నాడని, అందులో విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేవన్నారు.జాగృతి సంస్థ ప్రశ్నించే శక్తిగా ప్రజల వజ్రాయుధంగా మారుతుందన్నారు. ఆరేండ్లు జాగృతి సంస్థను నడిపానని, 20 ఏండ్లు బీఆర్ఎస్ కోసం పనిచేశానని, పార్టీ పెట్టటం కన్నా కూడా ప్రజల పక్షాన నిలబడటం ముఖ్యమన్నారు. అందులో భాగంగానే జాగృతి జనంబాట కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. 2014కు ముందు తనకు ఎంత ఆస్తి ఉందో ఇప్పుడు అంతే ఉందని, తనలాంటి ఎంతో మంది ఉద్యమకారులకు అన్యాయం చేశారని ఆరోపించారు. మెడికల్, నర్సింగ్ కాలేజీలకు భవనాలు కట్టించాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు.

# పాలమూరు ప్రాజెక్టుల విద్యుత్ బకాయిలు రూ.4,564కోట్లు



మహబూబ్‌నగర్ :అమృత్ తెలంగాణ: పాలమూరు ప్రాజెక్టులకు నిధులు లేక పనులు సాగుతా ఉంటే.. విద్యుత్ ఖర్చుల బకాయిలూ భారీగా పేరుకుపోయాయి. వార్షిక బడ్జెట్లో విద్యుత్ వినియోగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు ఉండవు. ప్రాజెక్టుల నిర్వహణ, పునరావాసం, యంత్రాల కోసం ప్రభుత్వం ఏడాదికోసారి బడ్జెట్ విడుదల చేస్తుంది. పాలకుల వైఫల్యం వల్ల ప్రాజెక్టులు 20 ఏండ్ల కిందట మొదలు పెట్టినవి నేటికీ పూర్తి కాలేదు. ప్రాజెక్టుల నిర్వహణలో అత్యంత కీలకమైన విద్యుత్‌కు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం లేదు. ఫలితంగా విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో వేల కోట్ల బకాయిలు పేరుకుపోతున్నాయి. ఆ బకాయిలకు ప్రతినెలా ప్రభుత్వం రూ.23 కోట్లు పెనాల్టీ చెల్లిస్తోంది.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాధారణంగా అత్యల్ప వర్షపాతం నమోదవుతుంది. ఈ పరిస్థితుల్లో గత పాలకులు ఎత్తిపోతల ద్వారా కృష్ణానది నుంచి నీటిని మళ్లించొచ్చని భారీ ప్రాజెక్టులు మొదలుపెట్టారు. పాలమూరు- రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల, భీమా, నెట్టెంపాడు వంటి సాగునీటి ప్రాజెక్టులున్నాయి. ఇవన్నీ ఎత్తిపోతల పథకాలే. వీటి నిర్వహణకు విద్యుత్ అవసరం. ఏటా ప్రాజెక్టుల నిర్వహణతోపాటు విద్యుత్ బిల్లుల చెల్లింపులకు నిధుల్లో కోతలు విధించడం వల్ల గుట్టల్లా బకాయిలు పేరుకుపోయాయి. ప్రాజెక్టుల ద్వారా సాగునీటిని మళ్లించడానికి భారీ మోటార్లను బిగించారు. ప్రపంచంలోనే అతిపెద్ద మోటార్లు పాలమూరు-రంగారెడ్డిలో ఉన్నాయి.

ఒక మోటార్ నెలలో 620 మెగావాట్ల విద్యుత్‌ను తీసుకుంటుంది. మిగతా ప్రాజెక్టుల వద్ద కూడా భారీ మోటార్లు ఉండటంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. దీంతో బిల్లు బకాయిలు సైతం పేరుకుపోతున్నాయి. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో మొత్తం 15 మోటార్లుండగా.. ఒక్కో మోటార్ 30 మెగావాట్ల విద్యుత్ వినియోగంతో నడుస్తుంది. నెట్టెంపాడులో ఏడు మోటార్లకు ఒక్కో మోటార్ 17 మెగావాట్లతో నడుస్తుంది. భీమా ఫేస్ 1, ఫేస్ 2 ఎత్తిపోతల్లో ఒక్కో మోటార్ 12 మెగావాట్లతో మూడు నడుస్తాయి. కోయిల్‌సాగర్ లిఫ్ట్‌కు 5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు మోటార్లు నడుస్తాయి. వీటి ద్వారా మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా కూడా జరుగుతోంది.

కోట్లలో విద్యుత్ బకాయిలు

ప్రతినెలా వాడకాన్ని బట్టి రూ.50 లక్షల నుంచి 50 కోట్ల వరకు విద్యుత్ బకాయిలు అవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా కేటాయిస్తున్న నిధులు ప్రాజెక్టుల నిర్వహణ పనులకే సరిపోవడం లేదు. పెరుగుతున్న ధరలు, యంత్రాల కొనుగోలు, డ్రిల్లింగ్ తదితర పనుల కోసం కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయి. టన్నెల్ పనులు మందకొడిగా సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే బడ్జెట్ పెండింగ్ పనులకే సరిపోతున్నాయి తాజా నిర్వహణ భారం గా మారింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బకాయి లు చెల్లించి ప్రాజెక్టు నిర్వహణకు సహకరించాలని పలు పార్టీలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం అధిక నిధులు కేటాయించకపోవడంతో సాగునీటి ప్రాజెక్టు లు పూర్తి కావడం లేదు. దాంతోపాటు విద్యుత్ బిల్లులకు ప్రత్యేక నిధులేమీ ఇవ్వడం లేదు. దాంతో బకాయి లు భారీగా పేరుకుపోతున్నాయి. ప్రధానంగా కల్వకుర్తి, పాలమూరు -రంగారెడ్డి, ఎస్ఎల్బీసీ పనులపై దృష్టి పెట్టి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి.

ప్రాజెక్టుల బడ్జెట్ నుంచే విద్యుత్ బకాయిలు నరసింహారెడ్డి, ఎస్సీ- నాగర్‌కర్నూల్ జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా కేటాయించే బడ్జెట్ నుండే విద్యుత్ బకాయిలను చెల్లిస్తున్నారు. ఇప్పటివరకు వివిధ తాగు సాగునీటి ప్రాజెక్టులకు రూ.4,564 కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉంది. ప్రతినెలా పెనాల్టీ కింద రూ.23 కోట్లు ప్రభుత్వం అదనంగా చెల్లించాల్సి వస్తోంది.

బకాయిలు ఇలా..

మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలో ఉన్న ఎల్లూరు లిఫ్టుకు రూ.2,160,00,36,346 కోట్ల విద్యుత్ బకాయిలు చెల్లించాల్సి ఉంది. జొన్నల బొగుడకు రూ.1,479,88,85,094 కోట్లు, నార్లాపూర్‌కు రూ.67,65,39,468 కోట్లు, కుమ్మెరకు రూ.47,04,27,803 కోట్లు, శాయిన్‌పల్లి రూ.1,69,76,532 కోట్లు, మంచాలకట్ట(వి) రూ.73,02,345 కోట్లు, తీగలపల్లి-కోడేరులో రూ.1,895,37,480 కోట్లు, పసుపుల(వి) రూ.9,72,30,726 కోట్లు, కల్వకుర్తిలో రూ.23,55,30,730 కోట్లు, రంగాపూర్ రూ.3,71,14,777 కోట్లు, మన్ననూరు రూ.2,56,52,486 కోట్లు, ఎల్లూరు(వి) రూ.748,51,72,948 కోట్ల విద్యుత్ బకాయిలున్నాయి. మొత్తం రూ.4564,04,06,734 కోట్ల బకాయిలు ఉన్నాయి.

## ధర్తీ ఆబా (భూమిపిత) భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జన జాతీయ గౌరవ్ దివాస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



గిరిజనులతో నృత్యం చేస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని బిర్సా ముండా విగ్రహానికి పూలమాలలు సమర్పించి కలెక్టర్ నివాళులు అర్పించారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రోజును జనజాతి గౌరవ దినోత్సవంగా ప్రకటించటం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన మహానాయకుడు బిర్సా ముండా ఆశయాలు తరతరాలకు మార్గదర్శకమని అన్నారు. బ్రిటిష్ పాలన కాలంలోనే జల్-జంగల్-జమీన్ కోసం ఆదివాసీల హక్కులను కాపాడేందుకు ఆయన చేసిన పోరాటం అపూర్వమని గుర్తుచేశారు. ఆదివాసీ సమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొంటూ, బిర్సా ముండా ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్రను నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అధికారికంగా బిర్సా ముండా జయంతి వేడుకలు నిర్వహించడం జిల్లా పరిపాలనకు గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజేశ్వర్, గిరిజన నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పాఠశాలల మౌలిక సదుపాయాల పై కలెక్టర్ విద్యాశాఖతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల మౌలిక సదుపాయాల పనుల్లో ఏ మాత్రం ఆలస్యం సహించబోమని స్పష్టం చేశారు. ప్రతి పనికి స్పష్టమైన టైమ్‌లైన్ ఖరారు చేసి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇటీవలి దశల వారీ సమావేశాల్లో ప్రధానోపాధ్యాయులు, ఏంఈఓలు సూచించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. అలాగే, ఖాన్ అకాడమీ విధానం ఉపాధ్యాయులకు బోధనను మరింత సులభతరం చేస్తుందని, దీనిపై పూర్తి అవగాహనతో తరగతుల్లో అమలు చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లులు పెండింగ్‌లో ఉన్న చోట్ల వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా, రాష్ట్ర స్థాయి పీఎం శ్రీ సమీక్షలో భాగంగా ఈ నెల 21న ఉన్నతాధికారులు జిల్లాకు రానున్న నేపథ్యంలో, బోథ్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో అవసరమైన ఏర్పాట్లను అత్యంత ప్రాధాన్యంగా చేపట్టాలని సూచించారు. పాఠశాల స్వచ్ఛత, భద్రత, మౌలిక వసతుల స్థితిపై సమగ్ర పరిశీలన చేసి ముందుగానే నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి రాజేశ్వర్, సెక్టోరల్ అధికారులు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ మండలంలో ఎంఎల్ఏ కల్వకుంట్ల సంజయ్ కార్యక్రమాలు.

## వరిధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం,కళ్యాణ లక్ష్మి,సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మల్లాపూర్ అమృత్ తెలంగాణ నవంబర్ 15

మల్లాపూర్ మండలం రాఘవపేట్ గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల ఎంఎల్ఏ కల్వకుంట్ల సంజయ్ రైతు ల , కార్యకర్తల సమక్షంలోప్రారంభించారు అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ ,రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా త్వరితగతిన కొనుగోలు చేసి తూకం వేసిన ధాన్యాన్ని వాహనాల్లో లోడ్ చేసి రైతులు వేచి చూడకుండా చర్యలు తీసుకోవాలని,తేమ శాతం ,ధరలు, చెల్లింపుల విషయంలో పారదర్శకత పాటించాలని అధికారులకు సూచించారు.గతంలో అకాల వర్షాలకు మొక్కజొన్న పంటలతో రైతులు నష్ట పోయారని,పండిన కనీస గింజలనైన సరైన సమయంలో ప్రభుత్వం కొనలేక పోయిందని, దానికి త్వరలోనే నష్ట పరిహారం ప్రభుత్వం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.తదనంతరం మల్లాపూర్ ఎంపిడిఓ ఆఫీసులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలానికి చెందిన పలు గ్రామాల లబ్దిదారులకు 40,04,640 నలభై లక్షల నాలుగు వేల ఆరు వందల నలభై రూపాయల విలువగల 40 కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను,మరియు 3,98,000 ముప్పై తొమ్మిది లక్షల తొంబై ఎనిమిది వేలు రు. విలువగల 20 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకుఅందించారు. కార్యకర్తలను ద్దేశించి మాట్లాడిన ఆయన కార్యకర్తలు ఎప్పుడు ప్రజల్లో ఉండాలని ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గరాదని మళ్ళీ అధికారం లోకి వచ్చేది బిఆర్ఎస్ అని కార్యకర్తలతో మాట్లాడారు ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## మెట్ పల్లి లోని IQ-Minds సంస్థలోశిక్షణపూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన కోరుట్ల. ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్.





మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 15: Iq మైండ్స్ లో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ లు పంపిణీ చేసిన సంజయ్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ విద్య అనేది ప్రతి ఒక్కరి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తి అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను మరింత మలచుకుని పెద్ద లక్ష్యాలను చేరుకోవాలని, కుటుంబం - సమాజం అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. కష్టపడి పనిచేయడమే విజయానికి మూలమంత్రమని యువతకు సందేశం ఇచ్చారు. భవిష్యత్తు కోసం నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటున్న IQ-Minds విద్యార్థులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టరేట్ లో శనివారం బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



అమృత తెలంగాణ నిర్మల్ ప్రతినిధి కలెక్టరేట్ లో శనివారం బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొని, బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆదివాసుల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బిర్సా ముండా అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ బిర్సా ముండా ఆశయ సాధనకు కృషి చేయాలని చెప్పారు. ఆదివాసుల హక్కుల నిరంతరం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. బిర్సా ముండా వంటి మహనీయుల జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ జయంతి వేడుకలలో సిపిఓ జీవరత్నం, బిసి, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, గిరిజన సంక్షేమ కార్యాలయ అధికారులు శివాజీ, పలువురు కుల సంఘాల నాయకులు , ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అవార్డ్ గ్రహీతను సన్మానించిన పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 15 అమృత్ తెలంగాణ జాతీయ విద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ శాఖ మాత్యులు మహ్మద్ అజారుద్దీన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చేతుల మీదుగా మైబూబ్ హుస్సేన జిగర్ అవార్డ్ అందుకున్న సియాసత్ ఉర్దూ దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ అజర్, కు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పత్తిరెడ్డి, సారంగాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అహ్మద్ ముక్తార్,సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్, పాల్గొన్నారు



అవార్డు గ్రయితాను సన్మానించిన పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి

# విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా

### ప్రభుత్వ ఖజానా కు గండి.... కొడుతున్న ఇసుక దోపిడీ మాఫియా.

### అధికారుల నిర్లక్ష్యంతో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా...



క్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ దృశ్యం

నిర్మల్ జిల్లా నవంబర్ 15 (అమృత్ తెలంగాణ): నిర్మల్ జిల్లా కౌట్ల(కె) నుండి వెళ్లే మార్గమధ్యలో ఉన్న శివారులోని స్వర్ణ వాగులో నుండి ఇసుక కు మండల రెవెన్యూ అధికారుల ద్వారా ఎటువంటి అనుమతులు లేకుండా దర్జాగా నాలుగైదు ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుక నిర్మల్ కు రవాణా చేస్తూ గ్రామంలో మరియు గ్రామ శివారులో డంపులుగా నిలువ చేసి ప్రజల ధనాన్ని దోపిడీ చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు అధికారులు ఈ సందర్భంలో శ్రద్ధ చూపక పోవడం వలన జనాలు అది కారులపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు అక్రమ ఇసుక పై జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ ఇసుక అరికట్టేం దుకు మండల రెవెన్యూ అధికారులకు నియమ నిబంధనాలతో కూడిన పక్కాడ్బందీ ఆదేశాలు అందించినఅక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై ఇలాంటి కేసులు చేయకుండా మామూళ్ల మత్తులో మునుగుతున్నారు అక్రమ ఇసుక రవాణా చేసిన వారిపై నమోదు చేయాలని జిల్లా పాలనాధికారి ఆదేశాలు ఉన్నప్పటికీ సంబంధిత మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం వలన ఇసుక మాఫియా మరి రెచ్చిపోతూ ప్రజాధనాన్ని దోచుకుంటూ ప్రభుత్వ ఖజానా కు గండి కొడుతున్న సందర్భంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకొని ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టవలసిందిగా జనాలు అభిప్రాయపడుతున్నారు.

# విద్యాభివృద్ధి లక్ష్యంగా ముందుకు

### విద్యాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

నిర్మల్ జిల్లా భైంసా నవంబర్ 15 అమృత్ తెలంగాణ భైంసా మండలంలోని వానలుపాడ్ గ్రామంలో జడ్పీ హైస్కూల్లో ఉపాధి హామీ నిధులు 12 లక్షల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గ్రామస్తులు సహకరించాలన్నారు. పాఠశాలల అదనపు గదుల నిర్మాణానికి తాను నిధులు ఇవ్వడానికి సిద్ధమేనని, సంఖ్యను పెంచాల్సిన బాధ్యత గ్రామస్తులపై ఉందన్నారు. విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి సాధించగలుగుతామని, మరింత మెరుగైన విద్యను ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. తాను ఒక రైతు బిడ్డనేనని ఈ స్థాయికి రావడానికి విద్యనేనని,



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

తల్లిదండ్రులను, గురువులను ఎప్పటికీ మర్చిపోవద్దని అన్నారు. ఈ సందర్భంగా వానల్ పాడ్ గ్రామస్తులు పలు సమస్యలను విన్నవించగా, దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావ్ పటేల్ , తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో నీరజ్, ఎంపీఓ జాదవ్ ప్రదీప్, సీనియర్ నాయకులు సోలంకి భీమ్రావు, గౌర శ్రీనివాస్, గణేష్ పటేల్, భైంసా మండల బిజెపి అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, స్థానిక నాయకులు చందర్ పటేల్, సాయ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ గంగాధర్, మాజీ సర్పంచులు రాము, ముత్యం రెడ్డి, ఆయా గ్రామాల బిజెపి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయిలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు.




కోరుట్ల రూరల్ అమృత్ తెలంగాణ నవంబర్ 15:మండలం అయిలాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి సంప్రదాయ దుస్తుల్లో పాఠాలు చెప్పడం ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయులు నరసింహ మూర్తి మాట్లాడుతూ, పిల్లల సామర్థ్యాలను గుర్తించి, వారి కలలను ప్రోత్సహించేందుకు ఇది ఒక అద్భుతమైన అవకాశమని, విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, కళల్లో పాల్గొని సమగ్ర అభివృద్ధి సాధించాలని సూచించారు. విద్యార్థులకు స్నాక్స్, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కావ్యకు వైద్య చికిత్సకు 2.5 లక్షలు ఎల్ ఓ సి ని మంజూరు చేయించిన సుజిత్ రావు

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామానికి చెందిన బక్కి కావ్య అనే లబ్ధిదారుకు రూ. 2.50 లక్షల ఎల్ఓసీని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు మంజూరు చేయించారు. మెట్ పల్లి పట్టణంలో సుజిత్ రావు నివాసంలో మెట్ పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ లబ్ధిదారుకు ఈ మొత్తాన్ని శనివారం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కావ్య వైద్య చికిత్సకు ఈ డబ్బును ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,



కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి తదితరులు పాల్గొన్నారు.

# అయిలాపూర్ సబ్ పోస్టాఫీసులో పాలసీల పై అవగాహన కార్యక్రమం

కోరుట్ల రూరల్ అమృత్ తెలంగాణ నవంబర్ 15: ఐలాపూర్ సబ్ పోస్ట్ ఆఫీస్ లో సైబర్ షీల్డ్ స్మాల్ మల్టీ అస్యూరెన్స్ పాలసీ గురించి అవగాహన శనివారం కల్పించారు. ఈ పాలసీ ద్వారా 750 రూపాయల ప్రీమియంతో 15 లక్షల వరకు యాక్సిడెంటల్ బెనిఫిట్స్ పొందవచ్చని తెలిపారు. పోస్ట్ ఆఫీస్ లో ప్రజలకు ఉపయోగపడే ఎస్బి, ఆర్డి, సుకన్య సమృద్ధి యోజన, టిడి, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, పిఎల్ఐ, ఎంఎస్ఎస్సీ, కెవిపి వంటి ఖాతాలు అందుబాటులో ఉన్నాయని ఐలాపూర్ సబ్ పోస్ట్ మాస్టర్ శ్రీధర్, యూసుఫ్ నగర్ బీపీఎం మౌనిక వివరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పోలీస్ శాఖ కూడా సహకరించింది. సైబర్ మోసాల నుంచి రక్షణ కల్పించే ఇన్సూరెన్స్ గురించి వివరించారు.



# బోథ్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సర్కిల్ పరిధిలో ఆర్థిక నేరాల అదుపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి.
రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి.
అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అడ్డుకట్ట వేయాలి.
పాత నేరస్తులపై, రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఏర్పాటు చేయాలి.
మహారాష్ట్రతో సరిహద్దుగా ఉన్నందున అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలి.
గంజాయి, మాదకద్రవ్యాల రవాణా, వ్యాపారం, పండించడం, సేవించడం పూర్తిగా నిర్మూలన చేయాలి.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ బోథ్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించడం జరిగింది. మొదటగా బోథ్ సీఐ డి గురు స్వామి పూల మొక్క అందజేసి జిల్లా ఎస్పీని ఆహ్వానించారు, తదుపరి సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించడం జరిగింది. పోలీస్ స్టేషన్ మరియు సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించి పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. సర్కిల్ పరిధిలో ఉన్న రెండు పోలీస్ స్టేషన్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మహారాష్ట్ర తో సరిహద్దుతో ఉన్నందున అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయాలని తెలిపారు. రెండు పోలీస్ స్టేషన్లో పరిధిలో ఎటువంటి మాదకద్రవ్యాలకు ఆస్కారం లేకుండా గంజాయి లాంటి వాటిని పూర్తిగా నిర్మూలించే దిశగా కృషి చేయాలని, గంజాయి పండించిన, వ్యాపారం చేసిన, సేవించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ ఉండాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. విపిఓ విధానం ద్వారా సమాచార సేకరణ మరింత సులభంగా మరియు ప్రజలకు పోలీసు వ్యవస్థ దగ్గరవుతుందని తెలిపారు. పాత నేరస్తులు రౌడీ షీటర్ ల కదలికలపై నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. సర్కిల్ పరిధిలో ఎలాంటి కేసుల దర్యాప్తు పెండింగ్లో ఉండకుండా ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలిపారు. నమోదైన కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తు పూర్తి చేసి కోర్టు నందు చార్జిషీటు దాఖలు చేయాలని సూచించారు.

నేరస్థులకు శిక్షలు పడిన సందర్భంలో పోలీసులు ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించినట్లు తెలుస్తుందని ప్రజలలో విశ్వాసం నమ్మకం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సీఐ డి గురు స్వామి, ఎస్సై లు సాయికుమార్, జి సంజయ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిఫెన్సివ్ డ్రైవింగే రోడ్డు ప్రమాదాల నివారణకు తారక మంత్రం

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : “రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ తప్పనిసరిగా పాటించాలి” ు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి ఐపీఎస్ సూచనల ఆధారంగా, రోడ్డు ప్రమాదాల తగ్గింపులో డిఫెన్సివ్ డ్రైవింగ్ అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. రోడ్డుపై అప్రమత్తంగా ఉండటం, పరిసరాలను గమనించడం, ఇతరుల తప్పిదాలను ముందుగా అంచనా వేయడం ప్రాణాలను రక్షిస్తుందని పేర్కొన్నారు. నిర్మల్ పోలీసులు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ఎం.టీ డ్రైవర్లు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలకు డిఫెన్సివ్ డ్రైవింగ్ పై శిక్షణ అందించారు. ఇందులో భాగంగా జిల్లాఎస్పీ ఆదేశాల ప్రకారం ఆర్.ఐ రామ్ నిరంజన్ రావ్ ఆధ్వర్యంలో నిర్మల్ ఎం.టీ పోలీస్ డ్రైవర్ లకు డిఫెన్సివ్ డ్రైవింగ్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ లో ఆర్.ఐ.లు, శేఖర్, రామకృష్ణ, ఆర్.ఎస్.ఐ లు, సాయి కృష్ణ, రవి, మహేష్, వినోద్, 31మంది ఎం.టీ డ్రైవర్ లు పాల్గొన్నారు.

డిఫెన్సివ్ డ్రైవింగ్ అంటే ఏమిటి?

ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, ఇతర వాహనదారుల నిర్లక్ష్యం వల్ల సంభవించే ప్రమాదాల నుండి మనలను కాపాడుకునే జాగ్రత్తగా డ్రైవ్ చేసే విధానమే డిఫెన్సివ్ డ్రైవింగ్.

ప్రధాన డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలు:

తప్పు దారిలో వచ్చే వాహనాలను ముందుగానే గుర్తించాలి
మొబైల్ ఉపయోగించే డ్రైవర్లకు దూరంగా ఉండాలి
రోడ్డు పక్కన పార్క్ చేసిన వాహనాల డోర్లు అకస్మాత్తుగా తెరవొచ్చు ు జాగ్రత్త
సిగ్నల్ జంప్ చేసే వాహనాలను గమనించాలి
అకస్మిక బ్రేకింగ్‌కు దూరంగా ఉండేందుకు అవసరమైన దూరం పాటించాలి. నిర్మల్ పోలీసులు ప్రతి పౌరుడు ఈ డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




# బిర్సా ముండా 150 జయంతి వేడుకలు

అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ గాంధీభవన్ హైదారాబాద్ లో అదివసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ .. ఆదివాసీ పోరాటయోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా శనివారం ఆదివాసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ట్రైకర్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో గాంధీ భవన్. హైదారాబాద్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ..బిర్సా ముండా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు అన్నారు. ఆయన స్ఫూర్తితో దేశవ్యాప్తంగా గిరిజనులు నేటికీ సమాన హక్కుల కోసం ముందుకు సాగుతున్నారని తెలిపారు. సమాజం కోసం జీవితం అర్పించిన బిర్సా ముండా త్యాగాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదివసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ .ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం. మాజీ మంత్రి.జోగు రామన్న



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : అన్నదాతలకు అండగా వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటాలు చేపట్టనున్నట్లు మాజీమంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 21 వ తేదీన భోరజ్ వద్ద ఉన్న రిలయన్స్ పెట్రోల్ పంప్ వద్ద రైతుల నిరసన నిర్వహించనున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో అఖిల పక్ష రాజకీయ పార్టీలు, రైతు సంఘం నేతలతో కలిసి హలో రైతన్న చలో భోరజ్ ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. రైతులకు అన్యాయం చేస్తున్నటువంటి తేమ శాతం నిబంధనలు లేకుండా మద్దతు ధరతో కొనుగోలు చేయాలనీ, కపాస్ కిసాన్ యాప్ ను రద్దు చేయాలన్నారు. ఎకరానికి ఏడూ క్వింటల్ల పరిమితి కాకుండా పాత పద్దతిలో పదమూడు క్వింటాల్లు కొనుగోలు చేయాలన్నారు. సోయా బీన్ కొనుగోళ్ళలో ఫింగర్ ప్రింట్ విధానాన్ని రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. కపాస్ కిసాన్ యాప్ ను తొలగించాలని డిమాండ్ చేశారు.

# పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి




మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి పట్టణాన్ని శుభ్రంగా ఉంచాలని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. మున్సిపల్ సిబ్బందికి అధికారులకు పలు సూచనలు చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన రహదారిపై చెత్తాచెదారం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ప్రధానంగా డ్రైనేజీలో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వారానికి రెండుసార్లు డ్రైనేజీని శుభ్రం చేయాలని సూచించారు. పారిశుద్ధం మెరుగుదల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించకూడదన్నారు. ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, అర్ ఓ జ్ఞానేశ్వరి, శ్వేత రెడ్డి, శంకర్, షాబాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా బోధన చేయాలి



భువనగిరి :అమృత్ తెలంగాణ: విద్యార్థుల్లోని సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టి అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక జీనియస్ పాఠశాల లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ను పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి, చైర్మన్ పడాల శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు తమ జ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయులు శాస్త్రీయపరమైన బోధనలు చేయాలని అన్నారు. కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తమ జ్ఞానాన్ని పెంచుకోవడానికి పరిశోధనాత్మకమైన నైపుణ్యాలు మెరుగుపరచుకోవడానికి సైన్స్ ఫెయిర్ ఒక మంచి అత్యుత్తమ వేదికగా నిలుస్తుందని అన్నారు.

# విద్యార్థులకు మంచి విద్యా బోధన అందించేలా కృషి చేయాలి..

కుభీర్ అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన కుభీర్ ప్రభుత్వ జూనియర్ కాలశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి విద్య బోధన అందించేలా కృషి చేయాలని జిల్లా మధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురాం అన్నారు. శనివారం మండల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి పరశురాం విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను పలు సూచనలు సలహాలు అడిగి తెలుసుకున్నారు. దింతో పాటు రానున్న పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళిక బద్దంగా చదివి మంచి ఫలితాలు తెచ్చుకునేలా చూడాలని తెలిపారు. అదే విదంగా కళాశాల అధ్యాపకులకు విద్యార్థులకు అర్థముయ్యే రీతిలో చదువులు చెప్పేలా చూడాలని అన్నారు.. దింతో పాటు ముఖ్యంగా విద్యార్థులు ప్రతి రోజు కళాశాలకు హాజరై అధ్యాపకులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా వింటే మంచి ఫలితాలు తప్పకుండ వస్తాయని అన్నారు. విద్యార్థుల హాజరు శతం పెంచాలా చూడాలని కళాశాల ప్రిన్సిపాల్ సునీల్ కుమారు కు సూచించారు. కళాశాలలో విద్యార్థులకు స్నాక్స్ ఇచ్చే కార్యక్రమం చేపట్టడం తో కళాశాల అధ్యాపక బృందాన్ని అభినదించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ సునీల్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఇది జిమ్మేనట..!...తుప్పు పట్టిన పరికరాలు.. అట్టలుగా లేచిపోతున్న గ్రీన్ మ్యాట్స్

ఇబ్రహీంపట్నం :అమృత్ తెలంగాణ: ప్రజలకు శారీరక ఆరోగ్యంతో పాటు ఆహ్లాదం పంచేందుకు ప్రభుత్వ స్థలాలు, పార్కుల్లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లు మూన్నాళ్ళ ముచ్చటగా మారాయి. మరమ్మతు లేక నిరుపయోగంగా పడి ఉన్నాయి. ఎంతో ఉన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆ లక్ష్యం నెరవేరడం లేదు. అడుగు పెట్టలేని విధంగా మారాయి. దాంతో లక్షల రూపాయలు నిరుపయోగమయ్యాయి. ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ శిథిలావస్తకు చేరుకుంది. ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరు ఉరుకుల పరుగుల జీవితాన్ని గడుపుతున్నారు. శారీరక, మనసిక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ తరుణంలో ప్రయివేటు జిమ్‌లకు వెళ్ళే ఆర్థిక వెసలుబాటు లేని పరిస్థితి ఏర్పడింది. అలాంటి వారికి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు. ఆరంభంలో ఓపెన్ జిమ్‌లు ఎంతగానో ఉపయోగపడేవి. వృద్ధులు, పిల్లలు, యువకులు సమీపంలోని పార్కులకు వెళ్లి ఓపెన్ జిమ్ పరికరాలతో ఎక్సర్‌సైజులు చేసేందుకు, పిల్లల ఆట పరికరాలతో ఆడుకునేందుకు ఉపయోగంగా ఉంటాయని వీటిని ఏర్పాటు చేశారు.

మరమ్మతులు వచ్చిన పరికరాలు

ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని రాయపోల్ రోడ్డులో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేశారు. జిమ్ పరికరాలు, ప్లాట్‌పాం, గ్రీన్ మ్యాట్‌లకు కలిపి సుమారు రూ.10 లక్షల వరకు వెచ్చించారు. ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేసిన కొద్ది రోజులకే పాడవడం, రిపేర్లు చేయించినా తరుచూ మరమ్మతుకు రావడంతో నిరుపయోగంగా ఉన్నాయి. ఒక్కో పరికరానికి లక్ష నుంచి లక్షా 50 వేల వరకు వెచ్చించారు. నాసిరకం ఐరన్ పైపులు, షీట్‌లు, బేరింగులతో సరైన



సాంకేతిక నైపుణ్యం లేని స్థానికంగా ఉండే వెల్డింగు షాపుల్లో తయారు చేయించినట్లు సమాచారం. దీంతో తరుచూ పాడవుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఓపెన్ జిమ్‌లలో పరికరాలు వెల్డింగ్ చేసిన చోట ఊడిపోవడం, విరిగిపోవడం వంటివి జరుగుతున్నాయి. సకాలంలో రిపేర్లు చేయించకపోవడంతో నెలల తరబడి వినియోగానికి పనికి రాకుండా వృథాగా పడి ఉంటున్నాయి.

కాంట్రాక్టర్లే నిర్వహణ చూడాల్సి ఉన్నా..

జిమ్ పరికరాల ఏర్పాటు, నిర్వహణ బాధ్యతలను టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగించారు. కాంట్రాక్టులో పేర్కొన్న నిబంధనలను బట్టి.. పరికరాలు ఏర్పాటు చేసే కాంట్రాక్టర్లే ఐదేళ్ల వరకు నిర్వహణను కూడా చూడాల్సి ఉంది. పరికరాలు పాడైనా, తుప్పు పట్టినా సదరు కాంట్రాక్టరే కొత్తవి ఏర్పాటు చేయడమో, బాగు చేయడమో చేయాలి. కానీ ఇప్పటి వరకు ఎక్కడా ఇది జరిగిన దాఖలాలు లేవు. అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. దీంతో ఓపెన్ జిమ్‌లు మూణ్నాళ్ల ముచ్చటగానే మారిపోతున్నాయి. ఓపెన్ జిమ్‌లను స్థానిక యువతకు గానీ, అసోసియేషన్లకు గానీ అప్పగిస్తే మెరుగైన ఫలితం ఉంటుందన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఆ దిశగా కూడా తీసుకున్న చర్యలు లేవు.

మంచి పరికరాలతో..

ఓపెన్ జిమ్‌లో ఒక్కోచోట సుమారు రూ.10 లక్షల వరకు వెచ్చించి పరికరాలను అమర్చారు. పలుచోట్ల ఖరీదైన పరికరాలనూ ఏర్పాటు చేశారు. అల్డామినల్ రైడర్, వర్టికల్ షోల్డర్ పుల్, లెగ్ ఎక్స్టెన్షన్, కర్ల్ మిషన్లు, షోల్డర్ ట్విస్టర్లు, పుల్ చైర్స్, చెస్ట్ పుష్ మిషన్లు వంటివి అమర్చారు. కొత్తలో యువకులతో పాటు నడి వయస్కులు, మహిళలు ఓపెన్ జిమ్లకు వచ్చినా.. తర్వాత వాటి నిర్వహణ లోపం, యంత్రాలు పాడైపోవడంతో వారిలో ఆసక్తి తగ్గిపోయింది. చాలాచోట్ల పిల్లల ఆట స్థలాలుగా ఓపెన్ జిమ్‌లు మారిపోయిన పరిస్థితి ఉంది.

మరమ్మతు చేయించాలి : మాదరి శివ కుమార్

ఓపెన్ జిమ్ పరికరాలను వెంటనే మరమ్మతు చేయించి అందుబాటులోకి తీసుకురావాలి. వాటితో పాటు పిల్లల ఆట పరికరాలను కూడా బాగు చేయించాలి. ఇక్కడ జిమ్ చేసుకోవడానికి వీలు లేకుండా పరికరాలు మరమ్మతు వచ్చాయి. లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఈ ఓపెన్ జిమ్ లక్ష్యం నెరవేరడం లేదు. పరికరాలు బాగు చేయడంతో, మ్యాట్‌ను సైతం సరి చేయాలి.

వెంటనే మరమ్మతు చేయించాలి : బోడ యాదగిరి సీపీఐ(ఎం) మున్సిపల్ నాయకులు

మున్సిపాలిటీ అయినప్పటికీ వందలాది మంది ఉదయం, సాయంకాలం వాకింగ్ చేసేందుకు గ్రౌండ్, రోడ్ల ప్రక్కన వాకింగ్ చేస్తుంటారు. ప్రజలకు జిమ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినా ప్రజలకు జిమ్ చేసుకోవడానికి అనుకూలంగా లేదు. పరికరాలు సరిగ్గా లేవు. పట్టణం కేంద్రంలో ఏర్పాటు చేసినా జిమ్ బాగు చేసి వినియోగంలోకి తీసుకురావాలి

# లోక్ అదాలత్ లను కక్షిదారులు వినియోగించుకోవాలి




ఆమనగల్ అమృత్ తెలంగాణ: లోక్ అదాలత్ లను కక్షిదారులు వినియోగించుకోవాలని ఆమనగల్ జూనియర్ సివిల్ జడ్జ్ కాటమ్ స్వరూప అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్ లో ఫైన్ కేసులు 51, కాంప్రమైజ్ 29, భూ వివాదాలకు సంబందించినవి 2 మొత్తం 82 కేసులు పరిష్కారం అయినట్లు కోర్టు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా జడ్జ్ కాటమ్ స్వరూప మాట్లాడుతూ.. వివిధ సందర్భాల్లో కేసులు నమోదైన కక్షిదారులు పోలీస్, కోర్టుల చుట్టూ తిరిగి అమూల్యమైన తమ జీవిత కాలాన్ని వృధా చేసుకోకుండా రాజీ కుదుర్చుకొని లోక్ అదాలత్ ద్వారా అట్టి కేసులనుంచి బయటపడాలని సూచించారు. కార్యక్రమంలో కోర్టు సూపరిండెంట్ మురళీధర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్, ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్, ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు యాదవ్, ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, కోశాధికారి కొప్పు కృష్ణ, క్రీడా కార్యదర్శి శేఖర్, గ్రంథాలయ కార్యదర్శి పసుపుల మల్లేష్, న్యాయవాదులు గణేష్ గౌడ్, జగన్ గౌడ్, ఆంజనేయులు, శేఖర్, మహేశ్వర్, శ్రీనివాస్, శిరీష్, సర్దార్ నాయక్, శ్రీశైలం, ప్రభు, పోలీస్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విజయవంతమైన పుస్తక ప్రదర్శన



రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు యెలగొండ రవి ప్రారంభించారు. పుస్తక ప్రదర్శనను జిల్లా కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హైస్కూల్ ,జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ వెంకంపేట,సరస్వతి హై స్కూల్ ప్రగతి నగర్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని పుస్తక ప్రదర్శనను తిలకించి గ్రంథాలయం సేవలను అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు, పుర ప్రముఖులు కూడా పుస్తక ప్రదర్శనలో తిలకించి ఆనందం వ్యక్తం చేశారు.

# బ్లాక్ లింగరీలో శర్మా గాళ్ దుమారం



నేహా శర్మ పరిచయం అవసరం లేదు. రామ్ చరణ్ చిరుత చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ ఆ తర్వాత తెలుగులో నటించలేదు. మొదటి సినిమాతోనే రామ్ చరణ్ తో ప్రేమలో పడిందని అందువల్ల తనకు తిరిగి ఇక్కడ అవకాశాలు రాలేదని కూడా అప్పట్లో ప్రచారమైంది. ఇటీవల తానాజీ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించింది నేహాశర్మ. ఆ తర్వాత వరుసగా భారీ చిత్రాలకు కమిటైంది. అంతకుమించి వరుస ఫోటోషూట్లతో అభిమానులను కట్టి పడేస్తోంది. తాజాగా నేహాశర్మ ఇన్నర్ అందాల కవ్వింపు హాట్ టాపిక్ గా మారింది. బ్లాక్ బాడీకాన్ కటౌట్ డ్రెస్ లో నడుము అందాలను ప్రదర్శిస్తుంటే యూత్ గుండెల్లో గుబులు రేగుతోంది. నేహా టూ హాట్ గా కనిపిస్తోంది. క్రూక్- క్యా సూపర్ కూల్ హై హమ్- యమ్లా పగ్లా దీవానా 2- తాన్హాజీ సహా మరిన్ని హిందీ చిత్రాలలో నటించిన అందాల సుందరి నేహా శర్మ కు హాటెస్ట్ గాళ్ గా ఉన్న గుర్తింపు పెద్ద ప్లస్. ఈ గుర్తింపే అవకాశాలు తెస్తోంది. 34 ఏళ్ల ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దాదాపు 14.8 మిలియన్ల మంది అనుచరులకు నిరంతర ఫోటోషూట్లతో ట్రీటిస్తోంది. టూపీస్ దుస్తులతో దుమారం రేపడం.. మినీ టాప్ లు.. బాడీ-హగ్గింగ్ స్కర్ట్ లతో ఊరించడం.. బికినీలతో హీటెక్కించడం నేహాకు కొత్తేమీ కాదు. అందమైన నెక్ లైన్ పుష్కలమైన స్కర్ట్ లో టోన్డ్ మిడ్ రిఫ్ ను ఆవిష్కరిస్తుంది.

శర్మ సిస్టర్స్ సందడే వేరు!

శర్మ సిస్టర్స్ ని విడి విడిగా చూడడం చాలా అరుదు. జిమ్ కి వెళ్లినా .. పబ్ కి వెళ్లినా .. మార్కెట్ కి వెళ్లినా లేదా ఇంట్లో సరదాగా సమయాన్ని గడిపినా.. ఒకరితో ఒకరు కలిసి ఎంతో ఫన్ ని క్రియేట్ చేస్తుంటారు. తన సోదరి నేహాశర్మతో కలిసి ఐషా శర్మ నిరంతర ఫోటోషూట్ల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.నేహా ఫిట్నెస్ ఫ్రీక్. నిరంతరం తన సోదరితో జిమ్ కి వెళుతుంది. అభిమానులందరినీ ప్రేరేపిస్తుంది. ఓవైపు సినిమాల్లో వెబ్ సిరీస్ లలో నటిస్తూనే సిస్టర్స్ ఓటీటీలోనూ ప్రయోగాలు చేస్తున్నారు.

# నడుము నాభి అందాలు చూపిస్తూ రెచ్చగొడుతోంది


బాలకృష్ణ రూలర్ సినిమాతో పాటు పలు తెలుగు మరియు ఇతర భాష చిత్రాల్లో నటించిన ముద్దుగుమ్మ వేదిక ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇలా సందడి చేస్తోంది. సినిమాల్లో ఆఫర్స్ తక్కువ వస్తున్న కూడా సోషల్ మీడియా ద్వారా ఈ ముద్దుగుమ్మ తన అందాల ఆరబోతతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలా నడుము నాభి అందాలని చూపిస్తూ కుర్రకారుకు మతి పోగొట్టే విధంగా ముద్దుగుమ్మ వేదిక ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ వాటి వల్ల ఎంత వరకు ప్రయోజనం ఉంటుందో అనేది క్లారిటీ లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్ గా నాభి నడుము అందాలను చూపించడంతో కుర్రకారు మతి పోగొడుతోంది. అందమైన వేదిక ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయినా ఇప్పటికి కూడా కొత్త హీరోయిన్ మాదిరిగా నాజూకు అందాలతో నడుము అందాలతో కుర్ర కారు మతి పోగొట్టుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోలు కాస్త ఈమె వైపు చూస్తే బాగుంటుందని.. తప్పకుండా యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈమె మారే అవకాశం ఉంటుంది అంటూ నేటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. బాలకృష్ణ తో సినిమా చేసిన తర్వాత తెలుగులో కొన్ని ఆఫర్స్ వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరించిందట ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడిగా నటించేందుకు ఆశపడుతోంది. ఇలాంటి అందాల



ఆరబోత చేస్తే ఇప్పుడు కాకుండా మరి కొన్నాళ్లకైనా తప్పకుండా యంగ్ స్టార్ హీరోలకు ఈమె వాంటెడ్ హీరోయిన్ గా నిలుస్తుందేమో చూడాలి.

# ఎంతకాలానికి పెళ్లి.. పిల్లల గురించి క్లారిటీగా మాట్లాడింది


గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల ఆయుష్షు చాలా తక్కువగా చెబుతుంటారు. అయితే.. అలాంటి లెక్కల్ని తప్పుగా తేల్చేసిన బ్యూటీలు ఈ మధ్యన ఎక్కువ అవుతున్నారు. ఇండస్ట్రీకి వచ్చి.. ఒక వెలుగు వెలిగి.. అంతలోనే కనిపించకుండాపోయిన భామలకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు కంటిన్యూ అవుతున్న వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. అప్పుడు ఇప్పుడు మిల్కీ బ్యూటీ అన్నంతనే గుర్తుకు వచ్చే తమన్నా భాటియా.. పదమూడేళ్ల చిరు ప్రాయం నుంచే సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు ఆమె వయసు 32 ఏళ్లపైనే. గ్లామర్ ప్రపంచంలో ఇంతకాలం కంటిన్యూ అవుతున్న అతి కొద్ది బ్యూటీల్లో తమన్నా ఒకరు. మిగిలిన హీరోయిన్ల మాదిరి గాసిప్స్ తన మీద రాకుండా ఆమె జాగ్రత్తలు తీసుకుంటుందని చెబుతారు. థర్టీకి దగ్గరకు వచ్చేసరికి హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని.. కాస్తంత గ్యాప్ ఇచ్చి




సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయటం ఈ మధ్యన చూస్తున్నాం. కానీ.. తమన్నా మాత్రం పెళ్లి ముచ్చటే తీసుకురాదు. అలాంటి ఆమె తాజాగా తన తీరుకు భిన్నమైన మాటల్ని చెప్పుకొచ్చింది. తాను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పింది. పెళ్లికి సంబంధించిన ప్రస్తావనతో ఆపని ఆమె.. పిల్లల్ని కనాలనికూడా అనుకుంటున్నట్లు చెప్పి ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే.. పెళ్లి.. పిల్లల విషయాల్ని మాట్లాడేందుకు మక్కువ చూపని ఆమె.. ఇప్పుడు అందుకు భిన్నంగా ఒక్కసారిగా పెళ్లి.. పిల్లల్ని కనే విషయాన్ని తేల్చి చెప్పిన వైనం చూస్తే.. పెళ్లికి సంబంధించిన శుభవార్త త్వరలో షేర్ చేసుకోనుందా? అన్న సందేహం కలుగక మానదు.




# ఫ్రీజర్ లోంచి బయటపడి బతికిపోయింది....!



కోల్డ్ స్టోరేజ్ గొడౌన్ (ఫ్రీజర్) లో లాక్ అయిపోయిన ఒక అందమైన అమ్మాయి బతుకు పోరాటం నేపథ్యంలో 'మిలీ' అనే ఇంట్రెస్టింగ్ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. నిజఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు. చలికి గడ్డకట్టిపోయే సన్నివేశంలో జాన్వీ కపూర్ ఎలాంటి పోరాటం సాగిస్తోందో ఇంతకుముందే ట్రైలర్ లో వీక్షించాం. గగుర్పొడిచే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో మిలీ ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టించింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com